586) రామక్రియ

ప॥ ముందే తొలగవలె మోహపాశ సంగమెల్ల। కందువ బోయిన నీళ్ళు కట్టగట్ట వచ్చునా॥

చ॥ అనలము బోడగంటే నండనున్న మిడుతలు। పనిలేకున్నా నందు బడ కుండీనా।
పొనిగి చెలుల గంటే పురుషుల చూపులెల్లా। ననిశము నందు మీద నంట బారకుండునా॥

చ॥ గాలపు టెఱ్ఱల గంటే కమ్మి నీటిలో మీలు-। జాలి నా పసల జిక్కి చావకుండీనా।
అలరి బంగారు గంటే నందరి మనసులూను। పోలిమి నాపస జిక్కి పుంగుడుగా కుండ్నా॥

చ॥ చేరి ముత్యపు జిప్పల చినుకులు నిలిచితే। మేర తేట ముత్యములై మించకుండీనా।
ధారుణి శ్రీవేంకటేశ దాసుల సంగతి నుంటే। పోరచి నే జివులైన బుణ్యులు గాకుందురా॥